

జ్యోతినగర్ : డీఆర్ఎంకు వినతిపత్రం అందజేస్తున్న యూనియన్ నాయకుడు

## పెద్దపల్లి రైల్వే జంక్షన్‌ను తనిఖీ చేసిన డీఆర్ఎం

పెద్దపల్లి, మే15: పెద్దపల్లి రైల్వే జంక్షన్‌ను దక్షిణ మధ్య రైల్వే జోన్ సికింద్రాబాద్ డివిజన్ రైల్వే మేనేజర్ భారతీశ్ కుమార్ జైన్ గురువారం తనిఖీ చేశారు. జంక్షన్‌లో జరగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఉత్తర తెలంగాణ రైల్వే ఫోరం ఉపాధ్యక్షుడు అజయ్ క్రాంతి సింగ్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు దేవి సింగ్ ఠాకూర్, డీఆర్ఎం కలిసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ సూపర్ ఫాస్ట్ 12723/24, త్రివేండ్రం స్వర్ణజయంతి వీక్లీ 12643/44, ఎర్నాకులం మిలీనియం వీక్లీ 12645/46, వైన్ గంగా 12252/51 బై వీక్లీ, 20625/26 చెన్నై సెంట్రల్ – భగత్‌కి కోటి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పెద్దపల్లి జంక్షన్‌లో నిలుపుదలపై వినతి పత్రం అందజేశారు. బల్లార్షా–కాజీపేట ఎక్స్‌ప్రెస్ రైలును చర్లపల్లి వరకు పొడిగించాలని, తిరుపతి – కరీంనగర్ బై వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును నిజామాబాద్ వరకు పొడిగించాలని, పెద్దపల్లి బైపాస్ వద్ద నూతన రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈమేరకు తెలంగాణ సూపర్ ఫాస్ట్, స్వర్ణ జయంతి, భగత్ కి కోటి రైళ్ళను నిలుపుతమని డీఆర్ఎ హామీ ఇచ్చారు.

జ్యోతినగర(రామగుండం), మే 15: అమృత్ భారత్ కింద రామగుండం రైల్వే స్టేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను గురువారం సికింద్రాబాద్ సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ భరత్‌దేశ్ కుమార్ జైన్ తనిఖీ చేశారు. వ్యాగన్ల ఆర్ ఓహెచ్ షెడ్, ఇతర నిర్మాణాలను తనిఖీ చేశారు. కొత్తగా ఏర్పాటు చేసిన 11కేవీ సబ్‌స్టేషన్, వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ బీఆర్ఎం వెంట రైల్వే బ్రాంచీ అధికారులు, రామగుండం కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ కార్తీక్, ఎలక్ట్రికల్ ఎస్ఎస్ఈ శ్రీనివాస్, స్టేషన్ మేనేజర్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఎంకు పలు సమస్యలపై యూనియన్ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. స్థానిక కుందనపల్లి వద్ద ఫ్లైవర్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, డీఆర్‌యూసీసీ మెంబర్ జీన్స్ అనుమాస శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ నాయకుడు ఎం రామాచారి కోరారు.



పెద్దపల్లి టౌన్ : ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కమిషనర్

## అభివృద్ధి పనులకు భూమి పూజ

పెద్దపల్లి టౌన్, మే 15: పెద్దపల్లి ఐటీఐ మైదానంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే విజయరమణారావు గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఐటీఐ మైదానంలో ప్రహరీ, డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. పట్టణంలోని ఎల్లమ్మ గుండం చెరువు, ప్రభుత్వ దవాఖాన సమీపంలో పబ్లిక్ టాయిలెట్స్, డ్రైనేజీ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేకు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ మొక్క అందజేసి, సన్మానించారు. ఇక్కడ మాజీ కౌన్సిర్లు నూగిల్ల మల్లయ్య, ఎరుకల రమేశ్, భూతగడ్డ సంపత్, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, సయ్యద్ మస్రత్, మందల సత్యనారాయణరెడ్డి, దొడ్డుపల్లి జగదీశ్, తదితరులు పాల్గొన్నారు.

**గొర్రెల యజమానిని ఆదుకుంటాం..**

ఓదెల, మే 15: మడక గ్రామంలో ఆకాల వర్షం, ఈదురుగాలుల కారణంగా కరంట్ వైర్ తెగి పడి విద్యుత్ షాక్‌తో గొర్రెలు మృతి చెందిన ఘటనలో బాధిత యజమానిని ఆదుకుంటామని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. మడక గ్రామంలో బాధిత గొర్రెల కాపరి వేల్పుల రాజకొమురయ్యను ఎమ్మెల్యే పరామర్శించారు. తక్షణ సాయం కింద రూ. 21,500 అందజేశారు. బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీని ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, అధికారులు ఉన్నారు.

## మంథని లింగయ్యకు నివాళి

గోదావరిఖని/కోల్‌సిటీ, మే 15: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మంతెన లింగయ్య గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న లింగయ్య కరీంనగర్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. రామగుండం మున్సిపల్ వర్కర్స్ యూనియన్‌కు ప్రధాన కార్యదర్శిగా 40 యేళ్లు సేవలందించారు. ఆయన అకాల మృతి పట్ల యూనియన్ అధ్యక్షులు మురళీధర్‌రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి యాకయ్య, బీజేపీ నియోజక వర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, హైకోర్టు న్యాయవాది గొర్రె రమేష్, అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, పలు సంఘాల నాయకులు కొంకటి లక్ష్మణ్, రాజారత్నం, గౌస్, మద్దెల దినేష్ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. దళిత జాతికి లింగయ్య అందించిన సేవలను స్మరించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏఐటీయూసీ నాయకులు లింగయ్య మృతదేహంపై అరుణ పతకాన్ని కప్పి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రొడ్డ శంకర్, ఆర్ రాజేందర్, స్వరూప, సదయ్య, ప్రకాశ్, గణేశ్ ఉన్నారు.

**PUBLIC NOTICE**

I, issue the Public Notice on behalf of SHRIRAM FINANCE LTD Godavarikhani Branch as under:

Sri Routhu Rajender S/o Ramulu R/o Parashuram-nagar locality of Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District needs loan by mortgaging the below mentioned property and the Finance Company also accepted for the same after verifying all the relevant documents with regard to the above said property.

**SCHEDULE OF THE PROPERTY**

ACC roofed house bearing H.No. 9-44 constructed in the open land in to an extent of 322.29 Square yards situated at Sulthanabad town & Mandal of Peddapalli District bounded as under:

East : Open place of Routhu Anjaiah
West : Gattepalli Road
North : House of Routhu Rajaiah
South : 12 Feet wide Road

It is hereby informed that if any one has any objection with respect to the above property, please contact within 7 days from the date of notice with proper evidence, in default, SHRIRAM FINANCE LTD, Godavarikhani Branch will release the loan amount treating that there is no objection from anybody and no objection will be entertained thereafter.

Sd/- **Pettem Srinivas,** Advocate
Godavarikhani. Mobile No. 98494 28033

## తహసీల్దార్ల బదిలీ

పెద్దపల్లి, మే15: మల్టీ జోన్ –1లో పలువురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్లు అంబటి రజితను కరీంనగర్ జిల్లాకు, బీ రాంచందర్ రావు, ఎం జ్యోతిని మంచిర్యాల జిల్లాకు బదిలీ చేశారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో తహసీల్దార్‌గా పని చేస్తున్న దత్తు ప్రసాద్‌రావు, నిజామాబాద్ జిల్లాలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ ఆంజనేయులు, మంచిర్యాల జిల్లాలోని తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న చేస్తున్న కే రమేశ్ పెద్దపల్లి జిల్లాకు బదిలీ అయ్యారు.

## తడిసిన వడ్లు కొనాలి

పెద్దపల్లి, మే15: ఆకాల వర్షానికి తడిసిన వడ్లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఎలాంటి కోత లేకుండా కొనుగోలు చేయాలన్నారు. కాంటా సకాలంలో పెట్టకపోవటంతో అకాల వర్షానికి ధాన్యం తడిసి పోయిందన్నారు. మార్కెట్ యార్డుల్లో ప్లాట్‌పాంల నిర్మాణం సరిగా లేకపోవడంతో ఎక్కువ నష్టం జరిగిందని ఆరోపించారు.అలాగే అకాల వర్షానికి మొక్కజొన్న, మామిడి తోటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్య క్షుడు కర్ర సంజీవరెడ్డి, నాయకులు పర్శ సమ్మయ్య, సదానందం పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాల సందర్శన

గోదావరిఖని, మే 15: పట్టణంలోని సింగరేణి సెక్టార్ 2 పాఠశాలను గురువారం రామగుండం ఎంఈవో గడ్డం చంద్రయ్య సందర్శించారు. పాఠశాలకు సంబంధించిన వివరాలను అడిగితెలుసుకున్నారు. పాఠశాలలో పదోతరగతి విద్యార్థుల ఉత్తీర్ణత, మార్కుల వివరాలపై హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ పాఠశాల హెచ్ఎం బీ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ పూర్ణచందర్ ఉన్నారు.

## ఏపీ ఈసెట్లో జిల్లా వాసికి రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు



మణిదీప్

ముత్తారం, మే 15: ఏపీ ఈ సెట్ ఫలితా ల్లో కేశనపల్లి గ్రామానికి చెందిన బండారి మణిదీప్ సత్తా చాటాడు. గురు వారం వెలువడిన ఈ సెట్ ఫలితాల్లో మణి దీప్ మైనింగ్ డిపార్ట్‌మెంట్‌లో 97 మార్కు లతో రెండో ర్యాంక్ సాధించాడు. తండ్రి మొగిలి వ్యవసాయ రైతుగా కొనసాగుతూ కుమారుడు మణిదీప్‌ను కష్టపడి చదివించా డు. ప్రతిభ చూపిన మణిదీప్ ను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గం



నూతన కార్యవర్గంతో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వినోద్ కుమార్, రాజేందర్

మంథని, మే15: కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ మంథని మండల అధ్యక్షుడిగా క్యాతం కుమార్ రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మంథనిలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా నూక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చింతపండు రాజు, కోశాధికారిగా కనుకుంట్ల పురుషోత్తం, అడిషనల్ సెక్రటరీగా ఆరె కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అరకాల కోటేశ్వర్, సలహాదారుగా ఎం శ్రీనివాస్‌ను ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు జిల్లా క్రిమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మామిడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, కోశాధికారి సతీష్‌ల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం నిషేధించిన మందులను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించరాదని. డూప్లికేట్ మందుల విషయంలో జాగ్రత్త వహించాలని సూచించారు. వ్యాపార పరమైన సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే జిల్లా యూనియన్ వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్, మెడికల్ దుకాణాల యజమానులు జేఎస్ రెడ్డి. ఇల్లందుల రాము, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్ మండలాల కెమిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు జిల్లా యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

కాల్వశ్రీరాంపూర్, మే15: మండలంలోని ఇద్లాపూర్ లో పేకాట శిబిరంపై బుధవారం రాత్రి దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ వెంకటేశ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మారేపెల్లి సతీశ్‌కుమార్, పుప్పాల రవి, జావీద్, ఆర్ శ్రీనివాస్, గాజు గంగాధర్, పిగుడు రమేశ్ ఇద్లాపూర్ శివారులో పేకాడుతున్నారన్న పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి, వారిని అదుపులోని తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారి వద్ద నుండి రూ.1,28,780 నగదు, 52 కార్డులు, 5 ఫోన్లు, స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఆర్ఎఫ్‌సీఎల్‌లో కార్మికుల నిరసన

ఫర్టిలైజర్‌సిటీ, మే 15: ఆర్ఎఫ్‌సీఎల్‌లో పనిచేస్తున్న మెకానికల్ కార్మికులకు సరైన సమయానికి వేతనాలు చెల్లించకపోవడంతో గురువారం ఆర్ఎఫ్‌సీఎల్ మజ్దూర్ యూనియన్ పిలుపు మేరకు మెకానికల్ కార్మికులు టూల్‌డౌన్ ద్వార నిరసన వ్యక్తం చేశారు. ఏఎల్‌సీ ఆధ్వర్యంలో ప్రతి నెల 10వ తేదీలోపు వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం మాట తప్పడంతోనే టూల్‌డౌన్‌కు దిగినట్లు కార్మికులు పేర్కొన్నారు.

## ఆలయాలను సందర్శించిన కోరుకంటి

యైటింక్లయిన్‌కాలనీ, మే 15 : మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గురువారం పట్టణంలోని ఆలయాలను సందర్శించారు. హనుమాన్ దీక్షా తీసుకుని మొదటిసారిగా కాలనీకి వచ్చిన ఆయనకు 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొండ్ర స్టాలీన్ గౌడ్ స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం హనుమాన్ దేవాలయం, అయ్యప్ప దేవాలయాల్లో పలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గూడెల్లి చందర్, బాలరాజు, ముక్కెర మొగిళి, కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి టౌన్ : వార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

పెద్దపల్లి టౌన్, మే15: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన దవాఖానకు వచ్చే ప్రజలకు కార్పొరేట్ దవాఖానకు ధీటుగా వైద్య సేవలందించాలని , ఆ దిశగా డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా దవాఖానను గురువారం తనిఖీ చేశారు. హాస్పిటల్‌లోని అన్ని వార్డుల్లో కలియదిరిగారు. దవాఖానలో అందుతున్న సేవల గురించి పేషంట్ల బంధువులను అడిగి తెలుసుకున్నారు. డయాగ్నోస్టిక్ హబ్‌లో ప్రజలకు అన్ని రకాల సేవలందించాలని, ప్రభుత్వ దవాఖానలో ఓపీ సంఖ్య పెంచాలని సూచించారు. ఇక్కడ డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, అధికారులు పాల్గొన్నారు.

**రూ. 58. 43 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి**

పెద్దపల్లి, మే15: గత సంవత్సర కాలంలో రామగుండం కార్పొరేషన్ పరిధిలో రూ. 58.43 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తి చేశామని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 9 .64 కోట్లు, ఎల్ఆర్ఎస్ ఇంట్రెస్ట్ ఫండ్స్ కింద రూ. 84 లక్షలు, 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 50 లక్షలు, టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ. 45 కోట్లు, ప్రత్యేక అభివృద్ధి కింద రూ. 1. 84 కోట్లు , వరద సహాయ నిధుల కింద రూ. 65 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు పూర్తి చేశామని వివరించారు. నగరంలో డార్క్ స్పాట్ లేకుండా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పించామని, తాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, సీసీ రోడ్లు, డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు.

**సాగు లక్ష్యం చేరుకోవాలి**

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యాన్ని ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులకు సూచించారు. 2025 –26లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంపై కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. 2025–26 సంవత్సరంలో 2500 ఎకరాలు ఆయిల్ పామ్ సాగు లక్ష్యం కాగా, సెప్టెంబర్ వరకు 1500 ఎకరాలు సాగు విస్తరించేలాఅధికారులు కృషి చేయాలన్నారు. సమావేశంలో డీఏవో దోమ ఆదిరెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, ఆయిల్ పామ్ కంపెనీ సీఈవో శేషు, ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ప్రతీ దరఖాస్తు పరిష్కారానికి కృషి**

ఎలిగేడు,మే 15 : ఎలిగేడు మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఎలిగేడు తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. సదస్సుల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు నోటీసులు జారీ చేయాలని అన్నారు. సమావేశంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బీ గంగయ్య, తహసీల్దార్ యాకన్న, డిప్యూటీ తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ర్యాలీ



ర్యాలీ తీస్తున్న ప్రజాసంఘాల నాయకులు

గోదావరిఖని, మే 15: మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాలు, సింగరేణి కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం స్థానిక ప్రధానచౌరస్తాలో ప్రజా సంఘాలు, సింగరేణి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వ ద్వారగత 2024, జనవరి నుంచి ప్రారంభించిన ఆపరేషన్ కగార్‌తో ఇప్పటి వరకు 510మంది ఆదివాసీలు మావోయిస్టుల బూటకపు ఎన్‌కౌంటర్‌లు, దాడులను హత్యగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివాసీల పోరాట సంఘం ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా ముడిమడుగుల మల్లయ్య, పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయకార్యదర్శి మాదన కుమారస్వామి, ఉప్పులేటి పర్వతాలు, లవన్‌కుమార్, రత్నకుమార్, కుమారస్వామి, ఎస్ సమ్మక్క, ఎస్‌కె పహీముదా, లలిత, మహమ్మదీన్, రహీం, దుర్గం నగేశ్, సురేశ్, యాదయ్య, కృష్ణకుమార్, ఐఎఫ్‌టీ యూ రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణ, ఈ నరేశ్, కే విశ్వనాథం, రవీందర్ ఉన్నారు.

## సింగరేణి ప్రాంత నిరుద్యోగుల ఉపాధికి జాబ్ మేళా

గోదావరిఖని, మే 15: సింగరేణి ప్రాంత నిరుద్యోగ యువతకు వివిధ ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 18న ఆర్జీ–1 పరిధి గోదావరిఖనిలో మెగా జాబ్‌మేళా ఏర్పాటు చేస్తున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. హైదారాబాద్‌కు చెందిన దాదాపు వంద ప్రవేటు సంస్థలలో వివిధ విభాగాల్లో మూడు వేల ఖాళీలు భర్తీ కోసం ఎంపిక జరుగనుందన్నారు. నిరుద్యోగులు హైదరాబాద్ లాటి నగరాలకు వెళ్లి ఉద్యోగాల కోసంప్రయత్నాలు చేయడం వ్యయ ప్రయాసలతో కూడుకుని ఉంటుందని, ఈ నేపథ్యంలో పలు కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి స్థానికంగా సింగరేణి సంస్థ స్వచ్ఛందంగా ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సీఎండీ పిలుపునిచ్చారు.

**ఏర్పాట్లను పరిశీలించిన జీఎం, ఏసీపీ**

గోదావరిఖని జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో జరుగు జాబ్‌మేళా ఏర్పాట్లను సింగరేణి ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ పరిశీలించారు. నిరుద్యోగ యువతకు సరిపడా షామియానాలు, చల్లదనం కోసం కూలర్స్, తాగునీటి వసతి, హెల్ప్‌డెస్క్ కౌంటర్లు, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, ఇతర ఏర్పాట్లుతోపాటు పోలీసు బందోబస్తుపై అధికారులతో చర్చించారు. ఇక్కడ వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, ఎస్‌సీ సివిల్ వరప్రసాద్, వసంత్‌కుమార్, తదితరులు ఉన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఏసీపీ, అధికారులు

**జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ**

ఈ నెల 18న స్థానిక జవహర్‌లాల్ నెహ్రూస్టేడియం ప్రాంగణంలో నోబెల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్‌మెంట్ అసోసియేషన్, సింగరేణి కాలరీస్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్‌మేళా వాల్ పోస్టర్‌ను కలెక్టర్ కోయ శ్రీహర్ష కలెక్టరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగించుకోవాలని కలెక్టర్ అలాగే రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్, గోదావరిఖని ఏసీపీ మడత రమేశ్ ఉన్నారు.

## రోడ్డు ప్రమాద స్థలం పరిశీలన

ఫర్టిలైజర్‌సిటీ, మే 15: గోదావరిఖనిలోని జీఎం కార్యాలయం టర్నింగ్ పాయింట్ ఏరియా, సింగరేణి బీ గెస్ట్‌హౌజ్ వద్ద తరుచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల స్థలాన్ని గురువారం ఏసీపీ మడత రమేశ్ పరిశీలించారు. ఈ ప్రమాద స్థలంలో అనేక మంది వాహనదారులు ప్రాణాలు కోల్పోవడం, గాయాలు కావడంతో రామగుండం సీపీ ఆదేశాలు, రామగుండం ఎమ్మెల్యే సూచనతో ప్రమాదాల నివారణకు ఏసీపీ ప్రమాద స్థలంలో వద్ద చేపట్టాల్సిన మార్పులు, మరమ్మత్తులు, నిర్మాణాల గురించి పరిశీలన చేశారు. సంబంధిత అధికారులతో చర్చించి నివేదిక ఉన్నతాధికారులకు అందజేస్తామని ఏసీపీ పేర్కొన్నారు. ఇక్కడ రామగుండం ట్రాఫిక్ సీఐ రాజేశ్వర్‌రావు, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, తదితరులు ఉన్నారు.

## మీర్జంపేటలో గుడిసె దగ్ధం

కాల్వశ్రీరాంపూర్, మే15: మండలంలోని మీర్జం పేట లో హమాలీలకు చెందిన గుడిసె బుధవారం రాత్రి అగ్ని ప్రమాదంలో దగ్ధమైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గుడిసెకు అర్ధరాత్రి నిప్పంటించగా మంటల్లో పూర్తిగా కాలిపో యిందని హమాలీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదంలో దగ్ధమైన గుడిసెను పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పరిశీలించారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వినతి

పెద్దపల్లి, మే14: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ నాయకులు గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతి పత్రం సమర్పించారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరారు. సీపీఐ నాయకులు కలవేన శంకర్, తాండ్ర సదానందం, కడారి సునీల్, కోడం స్వామి అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

## ఆర్థిక సాయం

సుల్తానాబాద్‌రూరల్,మే15: నారాయణపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ పారిశుధ్య కార్మికుడు కల్లెపెల్లి శంకర్ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపెద కుటుంబం కావడంతో సాయం అందించాలని రమేశ్ పలువురి దాతల వద్ద విరాళం సేకరించారు. గురువారం శంకర్ కుటుంబ సభ్యులకు రూ.16వేలు అందజేశారు.

## తడిసిన వడ్లు కొనకుంటే ఆందోళన చేస్తాం

పెద్దపల్లి రూరల్, మే 15: అకాల వర్షానికి తడిసిన వడ్లను కొనకుంటే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని ఆ పార్టీ నాయకులు హెచ్చరించారు. సకాలంలో కొనకపోవడంతో అకాల వర్షాలకు వడ్లు తడిసి మొలకలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు తంగెడ రాజేశ్వర్‌రావు, మేకల శ్రీనివాస్ యాదవ్, వొల్తే తిరుపతి యాదవ్, మామిడి ఉమేశ్, పెంచాల శ్రావణ్, రంగస్వామి, మల్లేశం, ఉషాలు, సమ్మయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్నూరు కాపు సంఘం నాయకులు

## ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

పెద్దపల్లి టౌన్, మే 15: రాష్ట్రంలోని మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతోపాటు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కోకాపేట్‌లో కేటాయించిన ఐదు ఎకరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించి కాపు భవన్ నిర్మించాలని రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వస్తే కాపు భవనం, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా నేటికి నిధులు కేటాయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపులు రాజకీయంగా ఎదగాలని అన్నారు. రాష్ట్ర కాపు సంఘం పదవీకాలం పూర్తయినందున ఎన్నికలకు కులస్తులు సిద్ధంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా మల్క రామస్వామి, తూముల శ్రీనివాస్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెంట రాజేశ్, సీనియర్ నాయకులు ఎలువాక రాజయ్య, నాయకులు బైరెడ్డి సాగర్, దేవేందర్, సాగర్, శ్రీనాథ్ ఉన్నారు.

## 'రామగుండంలో అవినీతికి తావు లేదు'

కోల్‌సిటీ/జ్యోతినగర్,మే 15: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేదని, ..ఒకవేళ ఏమైనా లోపాలు తలెత్తితే తన దృష్టికి తీసుకవస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటా..'అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కమిషనర్ (ఎఫ్ఏసీ) జే అరుణ శ్రీ స్పష్టం చేశారు. గురువారం ఆమె విలేక రులతో మాట్లాడారు. నిర్ణీత వ్యవధిలోనే ఫిర్యాదుల పరిష్కారం, ధ్రువీకరణ పత్రాల జారీ తదితర అన్ని రకాల సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎవరైనా లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నం.1064, సెల్ నం.9440446106 అందరికీ తెలిసేలా తన ఆదేశాల మేరకు కార్యాలయంలో పలు చోట్ల నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోనే బోర్డులు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. పౌరులకు సుపరి పాలన అందించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

**నగరంలో పర్యటన**

రామగుండం కమిషనర్ (ఎఫ్ఏసీ), జే.అరుణ శ్రీ గురువారం నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రర్యటించారు. పలు సమస్యలను, అభివృద్ధి పనులను స్వయంగా పరిశీలించారు. అనంతరం సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణం పనులను చూశారు. అవసరానికి తగ్గట్టుగా అప్‌గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఈఈ రామన్, డిప్యూటీ ఈఈ దేవేందర్, ఏఈ మౌనిక, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్ తదితరులున్నారు.

## మమతారెడ్డి జన్మదిన వేడుకులు



కేక్ కట్ చేస్తున్న మమతారెడ్డి

పెద్దపల్లి, మే15: పెద్దపల్లి మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. గురువారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి నివాసంలో మమతాప్రశాంతరెడ్డితో కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. అంతకుముందు మమతారెడ్డికి పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యాక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, నాయకులు శ్రీధర్, భిక్షపతి, సరేశ్ బాబు, స్వామి పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



ముత్తారం : కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

ముత్తారం, మే 15: సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాఆలని సీఐటీయూ నాయకులు కోరారు. మండలంలోని మచ్చుపేట, మైదంబండ, హరిపురం, కేశనపల్లి, ముత్తారం తదితర గ్రామాల్లో పెద్దపల్లి జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు ఎరవెల్లి ముత్యంరావు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి హమాలి కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని విధి నిర్వహణలో గాయపడిన, చనిపోయిన కార్మికులకు నష్టపరిహారం ఇచ్చే విధంగా బీమా చేయించాలని, 55 ఏళ్లు నిండిన ప్రతి హమాలీ కార్మికునికి నెలకు రూ. 9వేల పెన్షన్ ఇవ్వాలని, హమాలీ కూలి రేట్లు రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయించాలనే డిమాండ్లతో ఈనెల 20నచేపట్టనున్న సమ్మెలో జిల్లాలోని హమాలీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్, మండల కన్వీనర్ వెంకటేశ్, వివిధ గ్రామాల హమాలి కార్మిక యూనియన్ల నాయకులు రాజమల్లు, ప్రసాద్, సమ్మయ్య, నరసయ్య, శంకర్, తిరుపతి, రాజయ్య, మల్లయ్య, పురుషోత్తం పాల్గొన్నారు.

రామగిరి మే 15 : ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సింగరేణి లోని కాంట్రాక్టు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని గురువారం ఐఎఫ్‌టీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న కోరారు. ఈ సందర్భంగా ఆర్జీ –3 ప్రాజెక్ట్ ఆఫీస్ ఆవరణలో కార్మికులతో కలిసి ఆయన సమ్మె పోస్టర్‌ను అవిష్కరించారు.కార్యక్రమంలో ఎస్ రమేశ్, పీ రాజేశం, కొమురయ్య, రాజశేఖర్, రేణుక, లక్ష్మి, సావిత్రి, విజయ తిరుమల, భాగ్యలక్ష్మి రాధా, విజయలక్ష్మి, హారిక, సౌజన్య, శ్యామల, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## మేడిపల్లిలో ఉచిత వైద్యశిబిరం

జ్యోతినగర్, మే 15: కరీంనగర్ మెడికవర్ ఆధ్వర్యంలో గురువారం ఎన్టీపీసీ మేడిపల్లిలో వైద్యశిబిరం నిర్వహించారు. దవాఖాన జనరల్ ఫిజిషియన్ డాక్టర్ నాగరాజు, డీఎంవో డాక్టర్ హర్షిత్ గ్రామస్తులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఇక్కడ దవాఖాన సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, మార్కెట్ మేనేజర్ కోట కరుణాకర్, నాయకులు ఉన్నారు.